**Movie:** **Mooga Nomu(1969)** **Song:** Ooru Maarinaa Uniki Maaruna **Lyricist:** Arudhra

**Singers:** Ghantasala **Music Director:** R.Govardhanam

---

పల్లవి: ఊరు మారిన ఉనికి మారునా మనిషి దాగినా మమతా దాగునా II 2 II

మరలి రాని పయనంలో మజిలీ లేదు ఆడదాని కన్నీటికి అంతే లేదు II పల్లవి II

చ.అనురాగదీపం అసమాన త్యాగం స్త్రీజాతి కొరకే సృజియించె దైవం

చిరునవ్వులన్నీ పెరవారి కొసగి చీకటులలోనే జీవించు యువతి

తలపులే వీడవు వీడేది మనిషే వలపులే వాడవు వాడేది తనువే ||పల్లవి||

చ.మగవానికేమో ఒకనాటి సుఖము కులకాంత కదియే కలకాల ధనము

తనవాడు వీడా అపవాదు తోడా పది నెలల మోత చురకత్తి కోత

సతులకే ఎందుకు ఈ ఘోరశిక్షా, సహనమే స్త్రీలకు శ్రీరామ రక్ష

ఊరుమారినా ఉనికి మారునా మనిషి దాగినా మమత దాగునా ఊరు మారినా ఉనికిమారునా?

www.telugulyrics.org



Contributed By: Yashodhara Rupakula